RNI: TELTEL12215

www.prabhathasuryudu.com

https://youtube.com/@UstudioTV

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక




RANGAREDDY, EDITION : 01, VOLUME :156 EDITOR:CHERUKU UPENDAR, DATE : FRIDAY 20 OCTOBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 156 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శుక్రవారం 20 అక్టోబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-



### కెసిఆర్ పాలనకు

## స్వస్తి పలకాలి

- బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒక్కటే..
- ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ

**హైదరాబాద్-ప్రభాత సూర్యుడు:** బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒక్కటేనన్న విషయాన్ని ప్రజలు గుర్తించారు. పేదల ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్‌వైపే ఉంది. కుల గణన చేపట్టేందుకు బిఆర్ఎస్, బిజెపి జంకుతున్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపడుతాం. ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం..' అని ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణలో పాదయాత్ర, రోడ్‌షోల్లో రాహుల్ గాంధీ పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దళిత, గిరిజనులకు మూడెకరాల భూమి ఇస్తానని

మిగతా 2లో...

### కాంగ్రెస్ అధికారంతోనే..

# సింగరేణికి మహర్దశ

**అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే సింగరేణి సమస్యలన్నీ పరిష్కరిస్తాం : కార్మికులతో రేవంత్**

హైదరాబాద్-ప్రభాత సూర్యుడు




అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే సింగరేణి సమస్యలన్నీ పరిష్కరిస్తామని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిహామీ ఇచ్చారు. భూపాలపల్లిలో సింగరేణి కార్మికులతో రేవంత్ సమావేశమయ్యారు. భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ ఎన్నిసార్లు ఓడిపోయినా మీతోనే ఉన్నారన్న ఆయన, సింగరేణి ఎన్నికలు జరగాలంటే డిసెంబర్ 3న కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యక్షంగా భాగస్వాములు అయ్యారన్న రేవంత్ రెడ్డి, సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు అంగీకరించిందన్నారు. గనుల బిల్లుకు పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చిందన్న ఆయన, సింగరేణి లాభాల్లో ఉండాలంటే మంచి యాజమాన్యం ఉండాల్సిందేనన్నారు. సింగరేణికి సీఎండీగా ఒకే

మిగతా 2లో

### పాలస్తీనియన్ అథారిటీ అధ్యక్షుడితో

## ఫోన్‌లో మాట్లాడిన మోదీ

### మానవతా సహాయం అందిస్తామంటూ భరోసా



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం పాలస్తీనా అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గాజాలోని అల్ అహ్లీ ఆసుపత్రిలో పేలుడు కారణంగా సంభవించిన ప్రాణనష్టంపై మోదీ తన సంతాపం తెలియజేశారు. తాము పాలస్తీనా ప్రజలకు మానవతా సహాయం అందిస్తూనే ఉంటామని భరోసా కూడా కల్పించారు. "పాలస్తీనా అథారిటీ అధ్యక్షుడు హెచ్‌ఈ మహమూద్ అబ్బాస్‌తో మాట్లాడటం జరిగింది. గాజాలోని అల్ అహ్లీ ఆసుపత్రిలో పౌరుల ప్రాణాలు కోల్పోవడం పట్ల నా సంతాపాన్ని తెలియజేశాను. పాలస్తీనా ప్రజలకు మానవతా సహాయం అందిస్తూనే ఉంటాం. తీవ్రవాదం, ఆ ప్రాంతంలో హింస, క్షీణిస్తున్న భద్రతా పరిస్థితిపై మా

మిగతా 2లో...




## భద్రతపై చంద్రబాబు అనుమానం


- రాతపూర్వకంగా సమర్పించాలన్న జడ్జి
- వచ్చే నెల 1 వరకు రిమాండ్

**రాజమహేంద్రవరం-ప్రభాత సూర్యుడు:** స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో అరెస్టయి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని సెంట్రల్‌జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకు కల్పిస్తున్న భద్రత పట్ల అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో తనకు కొన్ని అనుమానాలున్నాయని న్యాయమూర్తికి తెలియజేశారు. చంద్రబాబు 40 రోజులుగా రిమాండ్ ఖైదీగా ఉంటున్న సంగతి తెలిసిందే. గురువారంతో రిమాండ్ గడువు ముగియడంతో ఆయన్ని జైలు అధికారులు ఎసిబి న్యాయమూర్తి ఎదుట వర్చువల్‌గా హాజరుపరిచారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని ఎసిబి న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. తన భద్రత విషయంలో కొన్ని అనుమానాలు ఉన్నాయని ఈ సందర్భంగా న్యాయమూర్తికి తెలిపారు. ఆ విషయాలను రాతపూర్వకంగా ఇవ్వాలని చంద్రబాబుకు న్యాయమూర్తి సూచించారు. ఆయన రాసే లేఖను తనకు పంపించాలని జైలు అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. చంద్రబాబు ఆరోగ్యంపై జైలు అధికారులను కూడా ప్రశ్నించారు. మెడికల్

మిగతా 2లో

### వికలాంగుల పింఛన్‌ను

## రూ.6,016కి పెంచుతాం: కేటీఆర్



**హైదరాబాద్ -ప్రభాత సూర్యుడు:** వైకల్యం అనేది శరీరానికే తప్ప మనసుకు కాదని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వికలాంగుల కఅతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. వికలాంగుల కోసం తొమ్మిదిన్నరేళ్లలో రూ.10,300 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ 3 నుంచి 4 శాతానికి పెంచినట్లు గుర్తు చేశారు."వికలాంగులకు ప్రస్తుతం రూ.4,016 పింఛన్ ఇస్తున్నాం. కేసీఆర్ మళ్లీ సీఎం కాగానే రూ.6,016కు పింఛన్ పెంచుతాం. కాంగ్రెస్ పాలిత రాష్ట్రం కర్ణాటకలో ఇస్తున్న పింఛన్ రూ.1,100. ఛత్తీస్‌గఢ్‌లో రూ.4 వేలు పింఛన్ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇస్తుందా? ప్రధాని మోడీ సొంత రాష్ట్రంలో గుజరాత్‌లో బిజెపి సర్కారు ఇస్తున్న పింఛన్ రూ.600 నుంచి రూ.వెయ్యి మాత్రమే. కాంగ్రెస్ ఒక్క ఛాన్స్ కాదు.. 11 సార్లు అవకాశం ఇచ్చారు" అని కేటీఆర్ అన్నారు.

## రామోజీ, శైలజపై తదుపరి చర్యలు నిలిపివేత

### 8 వారాలు అమల్లో ఉండేలా హైకోర్టు ఆదేశాలు




**అమరావతి-ప్రభాత సూర్యుడు:** మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్ హోల్డర్ వివాదంపై సిఐడి నమోదు చేసిన కేసులో ఆ సంస్థ వ్యవస్థాపకులు చెరుకూరి రామోజీరావు, ఎమ్‌డి శైలజా కిరణ్‌పై ఎనిమిది వారాలపాటు కఠిన చర్యలు తీసుకోరాదని సిఐడికి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సిఐడి తదుపరి చర్యలన్నీ నిలిపివేస్తూ జస్టిస్ బివిఎల్ఎన్ చక్రవర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిఐడి కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు ఇచ్చారు. మార్గదర్శి సహ వ్యవస్థాపకులు అయిన తన తండ్రి గాదిరెడ్డి జగన్నాథరెడ్డి (జిజె రెడ్డి)కి మార్గదర్శి చిట్‌ఫండ్‌లో ఉన్న వాటాల కోసం వెళితే రామోజీరావు తనను తుపాకితో బెదిరించారని, తమ వాటాలను ఆయన కోడలు శైలజ పేరిట అక్రమంగా బదలాయించారని జగన్నాథరెడ్డి కొడుకు గాదిరెడ్డి యూరి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిఐడి ఈ నెల 13న కేసు నమోదు చేసింది. దీనిని కొట్టేయాలని, తుది తీర్పు వెలువరించేలోగా సిఐడి దర్యాప్తుపై స్టే ఇవ్వాలని రామోజీ, శైలజ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తదుపరి విచారణను డిసెంబరు 6కు హైకోర్టు వాయిదా వేసింది.

## నవంబర్ 22లోగా అభిప్రాయం చెప్పాలి

- 15లోగా తెలంగాణకు కాపీ ఇవ్వండి
- కేంద్ర గెజిట్ నోటిఫికేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి బ్రిజేష్ ట్రిబ్యునల్ ఆదేశం



**న్యూఢిల్లీ-ప్రభాత సూర్యుడు:** కేంద్ర ప్రభుత్వం ఈ నెలలో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ పై నవంబర్ 22లోగా అభిప్రాయం చెప్పాలని, నవంబర్ 15లోగా తెలంగాణాకు కాపీ అందిం చాలని ఏపీ ప్రభుత్వాన్ని కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ ఆదేశించింది. ఏపి అభిప్రాయాలపై స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయడానికి తెలంగాణకు అనుమతించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదంపై జస్టిస్ బ్రిజేష్ కుమార్ (ఛైర్మన్), జస్టిస్ రామ్ మోహన్ రెడ్డి, జస్టిస్ ఎస్ తలపాత్ర (సభ్యులు)లతో కూడిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ బుధవారం విచారణ ప్రారంభించింది. 2023 అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన తరువాత ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ చేసిన ప్రొసీడింగ్‌లను 2023 అక్టోబర్ 18 నుండి 20కి రెండు వారాల పాటు వాయిదా వేయడానికి ఐఏ దాఖలు చేసింది. కానీ ట్రిబ్యునల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్ పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సి ఉందని, అందుకు అవకాశం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం ట్రిబ్యునల్ ను కోరింది. అయితే, ఏపీ అభ్యర్ధనను తెలంగాణ ప్రభుత్వం తోసిపుచ్చింది. నీటి పంపకాలపై వెంటనే విచారణ చేపట్టాలని ట్రిబ్యునల్ ను తెలంగాణ కోరింది. అయితే ఏపి ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు విచారణను వాయిదా వేసింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలకు సంబంధించిన విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన ఆదేశాలు ఇవ్వాలని అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఉన్న కృష్ణా నదీ జలాల పంపకాలపై విచారణ అధికారాలను కేంద్రం నోటిఫై చేసింది. ఆంధ్రప్రదేశ్ తరపు సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా వాదనలు వినిపిస్తూ "గెజిట్ నోటిఫికేషన్ ప్రస్తుత రిఫరెన్స్ పరిధిని విస్తరింపజేసే ప్రస్తుత టీఓఆర్‌లను సవరించింది. ఇంకా, గోదావరి నీటి మళ్లింపు కొత్త టిఓఆర్‌లో చేర్చారు. దీన్ని గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ చేస్తుంది. .కృష్ణా ట్రిబ్యునల్ కాదు. రెండో అపెక్స్ కౌన్సిల్ మినిట్స్‌పై ఏపి ఆధారపడి ఉంది" అని పేర్కొన్నారు. కొత్త గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం తీర్పును కొనసాగించవద్దని అభ్యర్థించారు. దీనికి సమాధానంగా తెలంగాణ తరపు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ సెక్షన్-89 ప్రొసీడింగ్స్ ప్రకారం షెడ్యూల్ చేయబడిన తుది వాదనలను కొనసాగించడం సరికాదని వాదించారు. తాము చాలా కాలం పాటు వేచి ఉన్నామని, చాలా కష్టంతో తాము ఈ కొత్త గెజిట్ ను పొందగలిగామని తెలిపారు. 811 టీఎంసీల పంపిణీలో జాప్యం, అడాక్ షేరింగ్ ఏర్పాట్లను కొనసాగించాలనే ఉద్దేశ్యంతో, ట్రిబ్యునల్‌కు సూచించిన గోదావరి టీఓఆర్‌పై ఏపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న ట్రిబ్యునల్ నవంబర్ 22, 23ల్లో విచారణకు వాయిదా వేసింది.

